# నీటి వనరులను నింపండి

- ఏలూరు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు, ఏప్రిల్, 15(ప్రభన్యూస్): కాల్వలు కట్టే లోపు జిల్లాలోని మంచి నీటి వనరులన్నింటిని యుద్ధ ప్రాతిపది కన నిపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వేసవిలో తాగునీటి సరఫరా, ఎన్నికల సంసిద్ధతపై అధికారుల తో సోమవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యంగా కైకలూరు ప్రాంతంలోని కేంప్ బెల్ , పోల్ రాజు కెనాల్ కు సంబంధించి శివారు ప్రాంతాలకు త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో త్రాగునీటి సరఫరాలో చిన్న సమస్య కూడా తలెత కుండా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. కృష్ణా, గోదావరి, తదితర కాల్వల ద్వారా త్రాగునీటి అవసరాలకు గాను మంచి నీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, శివారు ప్రాంతాల చెరువుల వరకు నీరు వెళ్లేలా అధి కారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పర్యవేక్షించాలన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకోవాల న్నారు. మెట్ట ప్రాంతంలోని మంచి నీటి బోర్లు పూర్తి స్థాయిలో పనిచేసేలాగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మంచినీటి బోర్లు మరమ్మత్తులకు గురైతే వెంటనే మరమత్తులు చేయించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి అధికారుల దృష్టికి ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి యుద్ధప్రాతిపది కన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. కెనాల్స్ నుండి అనధికార మోటార్ల ద్వారా నీటి తరలింపు కట్టడి చేసేందుకు మండల స్థాయి బృందాలు చర్యలు తీసుకొనేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. గోదావరి కెనాల్ కు సంబంధించి ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని మంచినీటి చెరువులను నిర్దేశించిన సమయంలోగా నింపుకునేలా ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్, ఆర్ డబ్ల్యూ ఎస్ సూపెరింటెండింగ్ ఇంజినీర్లు సమన్వయము చేసుకోవాల న్నారు. అనంతరం ఎన్నికల అంశాలపై సమీక్షిస్తూ, ఎన్నికల నోటిఫికేషన్ రెండు రోజుల్లో విడుదల కానున్న దృష్ట్యా నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టికేంద్రీకరించాలన్నారు. నియోజకవర్గాలకు కేటాయించిన ఈ వి ఎం యంత్రాల భద్రత కు పర్యవేక్షించా లని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.

# జిల్లాలో 10,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- 873 మంది రైతుల నుంచి సేకరణ రూ. 15.65కోట్ల విలువ
- జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, 7569562076, 7569597910
- జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి



ఏలూరు,బ్యూరోఏప్రిల్,15 ప్రభన్యూస్ : ఏలూరు జిల్లాలో ప్రస్తుత రబి పంటకు సంబంధించి ఇంతవరకు 873 మంది రైతుల వద్ద నుండి రూ.15.65 కోట్ల విలువైన 10,442.520 మెట్రిక్ టన్నుల ధాన్యమును ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసి, అనుసంధానము చేయబడిన రైస్ మిల్లులకు రాండమ్ సెలెక్షన్ ద్వారా తరలించడం జరిగిందని జిల్లా జాయింట్ కలక్టర్ బి లావణ్య వేణి తెలిపారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు 2,751 మంది రైతులకు చెందిన 27,356 మెట్రిక్ టన్నుల ధాన్యమును విక్రయించుటకు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు . కనీస మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయుటకు ఏలూరు జిల్లాలో 120 ఆర్ బి కె లలో ధాన్యం కొను గోలు కేంద్రములు 66 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా తగు సిబ్బంది తో,అవసరమగు అన్ని సౌకర్యములతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుట కొరకు జిల్లా యంత్రాంగం వారు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అధికారులు ఎప్పటి కప్పుడు సంబందిత మండలాల కు స్వయంగా వెళ్ళి రైతులు ఎదుర్కొంటు న్న సమస్యలను పరిష్కరిస్తూ ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా పూర్తి స్థాయిలోపనిచేయడం జరుగు తుంద న్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమయంలో వచ్చు రైతులఫిర్యాదులను స్వీకరించుటకు, పరిష్కరించుటకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, 7569562076, 7569597910 ఏర్పాటు చేశామన్నా రు. కావున రైతులం దరికి తెలియచేయు నది ఏమనగా తమ ధాన్యం కోతలు అయిన తరువాత ఆరబెట్టుకొని సుమారుగా తేమ శాతం 16 నుండి 17 వరకు ఉండు విధ ముగా చూచుకొని, ధాన్యము లో తాలు, తప్పలు మొదలైన వ్యర్ధ పదార్థములు లేకుండా ప్రభుత్వ ము నిర్దేశించిన అన్ని నాణ్యతా ప్రమాణ ములకు అనుగుణముగా సిద్ధం చేసుకొని కనీస మద్దతు ధరకు అనగా క్వింటాలుకు కామన్ రకమునకు రూ. 2183 గ్రేడ్-ఎ రకమునకు రూ.220 3 బయోమెట్రిక్ విధానము లో తమవేలి ముద్ర ను వేసి ప్రభుత్వ ము వారికి విక్రయించుకోవచ్చు నన్నారు .

# ఓటర్లు జగన్ ను నమ్మే పరిస్థితి లేదు

- పితాని సత్యనారాయణ



ఆచంట ఏప్రిల్ 15( ప్రభన్యూస్):ఎన్ని డ్రామాలు వేసినా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మాజీ మంత్రి , టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు పితాని సత్య నారాయణ అన్నారు. సోమవారం ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కోడి కత్తి డ్రామా ఆడారని నేడు రాళ్ల దాడి అంటూ మరో డ్రామా కు తెరతీసారని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. ఆచంట ఎమ్మెల్యే అరాచక పరిపాలనను ప్రజలు మర్చిపోలేదని ఆయన గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ఆయన ఓట్లు అభ్యర్థించారు. పి ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిలుకూరి అబ్బారావు, చిలుకూరి శ్రీనివాస్, మన్నె వెంకట్ నారాయణ బాబు, జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి , మండల పార్టీ అధ్యక్షుడు మీరయ్య, చిలుకూరి చంటి, జక్కంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం కోసం ఆర్గానిక్ జావ



మోపెడ్ పై ఆర్గానిక్ జావలను అమ్ముతున్న సత్యనారాయణ

చింతలపూడి,ఏప్రిల్ 1( ప్రభ న్యూస్): నేటి ఆధునిక సమాజంలో యువత డబ్బు సంపాదించడానికి చెడు మార్గం వైపు వెళ్తుంటే దానికి భిన్నంగా కష్టపడి నిజాయితీగా సంపాదించాలి అన్న ఆశయంతో మండు టెండలో వేసవి దాహం తీర్చడానికి,చలువ చేయడానికి ఆరోగ్య పరమైన ఆర్గానిక్ జావ ను మొబైల్ బండి ద్వారా అందిస్తున్నాడు చింతలపూడి పట్టణానికి చెందిన డి.సత్యనారాయణ . నలుగురికి మంచి చేయాలి అన్ని ఆలోచన తో యువతకు ఏదోక ఆశయం ఉండాలి అని కమ్యూ నిస్టు పార్టీల ద్వారా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఉంటా డు.డబ్బే సంపాదించాలి అను కుంటే ఏదోక దొడ్డి మార్గం ద్వారా సంప్రదిం చవచ్చు కానీ సమా జంలోవిలువలు,నిజా యితీతో ఉండాలి అని ఆర్గానిక్ రాగి జావ, జొన్న జావ లను తన మోపెడ్ ద్వారా తిరుగుతూ వేసవి లో తక్కు వ ధరకే ప్రజలకు అంది స్తున్నాడు సత్యనారా యణ.కేవలం గ్లాస్ రూ.20కే ఆరోగ్యం నకు మేలు చేసే ఆర్గానిక్ జావ ను విక్ర యిస్తు న్నాని తెలిపాడు. రోజు రోజుకు ఎండ లు పెరుగు తున్న సమయం లో వ్యాపా ర కోణం లో ఆలోచన చేయ కుండా మొబైల్ బండి ద్వారా ఆరో గ్య ప్రదమైన ఆర్గానిక్ జావ ను తక్కువ ధరకు అందిస్తున్న సత్యనారా యణ పట్టణ వాసులు అభినందించారు.

# సీఎం జగన్ ని పరామర్శించిన మోషేన్ రాజు



సీఎం జగన్ ను పరామర్శిస్తున్న శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు

భీమవరం, (ప్రభన్యూస్ ప్రతినిధి) రాయి దాడి ఘటనలో గాయపడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద మంగళవారం రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు పరామర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తరలి వచ్చిన నేతలతో ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం వల్ల ప్రాణాపాయం తప్పిందన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. ఎటువంటి దాడులు మీ బిడ్డను ఆపలేవని ధైర్యంతో ముందడుగు వేద్దాం అన్నారు. దైవబలం, ప్రజల ఆశీర్వాదంతో మరోసారి అధికారంలోకి వస్తున్నామంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆత్మవిశ్వాసం వ్యక్తం చేసినట్లు శాసనమండలి చైర్మన్ తెలిపారు..

# నేతల తలరాతను మార్చేది ఒక్క ఓటే

- జబర్దస్త్ షో నటుడు ఆది



సభలో మాట్లాడుతున్న ఆది

నర్సాపురం ఏప్రిల్ 15( ప్రభ న్యూస్):ఒక్క ఓటు వల్ల ఏమవుతుంది అని చాలామంది ఓట్లు వేయడం లేదని, నేతలు తలరాతను మార్చేది ఆ ఒక్క ఓటేనని జబర్దస్త్ షో నటుడు హైపర్ ఆది అన్నారు. హైదరాబాద్ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రవాస ఆంధ్రులు కోసం ఆదివారం నిర్వహించిన నర్సాపురం నియోజకవర్గ ఆత్మీయ సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సదస్సులో ఆయన మాట్లా డిన ప్రతీ మాటకు సభికుల చేత చప్పట్లు కొట్టించాయి. యువతను ఉర్రుత ఊగిం చాయి. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో నాయకర్ నా ఒక్క ఓటు వల్ల ఏమవుతుంది అనుకున్న వారి వల్లే ఆరు వేల ఓట్లతో ఓడిపోయారని లెక్కలు చెప్పారు. రాష్ట్ర రాజకీయాలలో పవన్ కల్యాణ్ చక్రం తిప్పుతున్నా రని, ఆయన చుట్టే రాజకీయం తిరుగుతందని తెలిపారు. అందరి దృష్టి జన సేన పోటీ చేస్తున్న 21సీట్లు పైనే ఉందని, 21 సీట్లు విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తంచేశారు. పవన్ కల్యాణ్ అంటే జేబులు నింపుకునే వ్యక్తి కాదని, జేబులో డబ్బు తీసి ఖర్చు చేసే నేత అని తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 29.04.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు. వేలం 29.04.2024న మ॥03.00గం॥ల నుండి సా॥5.00గం॥ల వరకు ఆన్‌లైన్‌లో https://egold.auctiontiger.net పై నిర్వహించబడును.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 101042519006 | అప్పల మీనాక్షి | కేరాఫ్ సత్యం పద్దం | ఇంటి నెం.6 102 వీరంపాలెం గోదావరి కామవరపుకోట మండలం సాగిపాడు పశ్చిమగోదావరి ఆంధ్రప్రదేశ్ 534452 | 22/11/2023 | 168988.5 |

**వేలం తేది : 29.04.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్